**Model questions on Kalyani Chalukyulu**

# STUDY MATERIAL FOR CIVIL SERVICES / TSPSC GROUP I /TSLPRS SUB-INSPECTOR /CONSTABLE

**Prepared by : Praturi Potayya Sarma**

## కల్యాణి చాళుక్యులు (క్రీ. శ.973 – క్రీ. శ. 1180 )

1)ఎవరు తమని పశ్చిమ చాళుక్యులమని అని చెప్పుకున్నారు మరియు బాదామి చాళుక్య వంశస్థుల మని చెప్పుకున్నారు ?

ఎ)కల్యాణి చాళుక్యులు

2)కల్యాణి చాళుక్యులలో ప్రసిద్ధి పొందిన మొదటి రాజులు ఎవరు ?

ఎ ) తైల I మరియు విక్రమాదిత్య IV

3) ఎవరు రాష్ట్ర కూటులను పడ దోసి స్వతంత్ర రాజ్యం స్థాపించాడు ?

ఎ ) **తైల II (క్రీ. శ.973 – క్రీ. శ. 997 )**

4) **తైల II (క్రీ. శ.973 – క్రీ. శ. 997 ) రాజధాని ఏది ?**

**ఎ ) మాన్యఖేట**

**5)** ఎవరి కాలం నుండి తెలంగాణ లో పశ్చిమ చాళుక్యుల ప్రభావం ఉంది ?

ఎ ) **తైల II (క్రీ. శ.973 – క్రీ. శ. 997 )**

**6)** "ఇర్వి బెడంగ సత్యాశ్రయ" అనే మరో పేరు ఎవరికి ఉంది ?

ఎ ) **సత్యాశ్రయ (క్రీ. శ.997 – క్రీ. శ. 1008 )**

7) **సత్యాశ్రయ (క్రీ. శ.997 – క్రీ. శ. 1008 ) పట్టపు రాణి ఎవరు ?**

**ఎ ) దేవ కబ్బె**

**8)కరీంనగర్ జిల్లాలో గల చొప్ప దండి లో నివసించి దివ కేశ్వరాలయాన్ని నిర్మించిన పట్టపు రాణి ఎవరు ?**

**ఎ ) దేవ కబ్బె**

**9) విక్రమాదిత్య ఏ కాలం లో పరి పాలన చేశాడు ?**

**ఎ) క్రీ. శ.1008 – క్రీ. శ. 1015**

**10 ) ఎవరి** కాలం లో తెలంగాణ లో కల్యాణి చాళుక్యుల అనేక శాసనాలు లభ్యమయ్యాయి ?

ఎ )**జగదేక మల్ల జయ సింహ్ II (క్రీ. శ.1015 – క్రీ. శ. 1042 )**

**11)** ఎవరు రాజధానిని మాన్య ఖేట (మాల్కెడ) నుండి కల్యాణి కి మార్చాడు ?

**ఎ )త్రైలోక్య మల్ల సోమేశ్వర (క్రీ. శ.1042 – క్రీ. శ. 1068 )**

**12) త్రైలోక్య మల్ల సోమేశ్వర (క్రీ. శ.1042 – క్రీ. శ. 1068 ) కాలం లో వెలుగు లోకి వచ్చింది ఎవరు ?**

**ఎ ) కాకతీయులు**

**13)** ఎవరు అనుమకొండ విషయ' ని ప్రోల రాజు I చేసిన సేవలను గుర్తించి 'కానుకగా ఇచ్చాడు ?

**ఎ )త్రైలోక్య మల్ల సోమేశ్వర (క్రీ. శ.1042 – క్రీ. శ. 1068 )**

**14) ఎవరి** కాలం లో పొట్లకెరె (హైదరాబాద్ దగ్గర గల పటాన్ చెరువు ) , కొల్లి పాకె (కుల పాక్ లేదా కొలను పాక ) లను సైనిక శిబిరాలుగా ఉపయోగించారు ?

ఎ ) **విక్రమాదిత్య VI (క్రీ. శ.1076 – క్రీ. శ. 1126 )**

15) **విక్రమాదిత్య VI (క్రీ. శ.1076 – క్రీ. శ. 1126 ) కాలం లో** హైదరాబాద్ నుండి శనిగరం వెళ్ళే రహదారి ఎవరికి ప్రధాన మార్గం గా ఉపయోగ పడింది ?

ఎ )సైనిక దళాలకు

16) ఏది పశ్చిమ చాళుక్య సైన్యానికి సైనిక శిబిరంగా ఉపయోగ పడింది ?

**ఎ )** శనిగరం (వరంగల్ జిల్లా లోది గాని / కరీం నగర్ జిల్లా లోది గాని )

17) ఎవరి పాలనా కాలం లోనే కరీం నగర్ జిల్లాలోని పొలాస్ ప్రాంతాన్ని పాలించిన పొలవాస నాయకులు రాజకీయ ప్రాధాన్యం పొందారు ?

ఎ ) **విక్రమాదిత్య VI (క్రీ. శ.1076 – క్రీ. శ. 1126 )**

18) **60 ఏళ్ళు పాలించిన పొలావాస నాయకుల వంశానికి చెందిన నాలుగు ముఖ్య రాజులు ఎవరు ?**

**ఎ )మేడ రాజు I , జగ్గదేవుడు I, మేడ రాజు II , మంత్ర కూట గుండరాజు**

19) ఎవరు పొలాస (కరీంనగర్ జిల్లా ) లోని పౌలస్త్యేశ్వరాలయం , విక్రమాల జీనాలయం నిర్మించి వాటికి విరాళాలను ఇచ్చారు ?

**ఎ ) 60 ఏళ్ళు పాలించిన పొలావాస నాయకుల వంశానికి చెందిన నాలుగు ముఖ్య రాజులు మేడ రాజు I , జగ్గదేవుడు I, మేడ రాజు II , మంత్ర కూట గుండరాజు**

**20)** తెలంగాణ లో ఎవరి పాలనా సమయం లో పశ్చిమ చాళుక్యుల ఆధిపత్యం అంతరించింది ?

**ఎ )** తైలా III , సోమేశ్వర IV

**21)** తైలా III , సోమేశ్వర IV సమయం లో దక్కను ప్రాంతం లో ఏ మూడు ప్రధాన రాజ్య వంశాలు **ప్రాధాన్యం సంతరించుకున్నాయి ?**

**ఎ )(i)కాకతీయ ( వరంగల్ ), (ii)యాదవులు లేదా సౌనులు (దేవగిరి ) ,**

**(iii) హొయసాలలు (ద్వార సముద్రం )**